విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

గర్భిణీలు, బాలింతలకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి : గ్రామీణ ప్రాంతాలలోని గర్భిణీలు, బాలింతలకు వారు తీసుకునే పోషకాహార విలువలపై అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని సూచించాలని స్త్రీ శిశు సంక్షేమశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఉమదేవి అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలోని బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన మండలాల్లోని అంగన్వాడీ కార్యకర్తలకు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు గురువారం ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్త్రీ శిశు సంక్షేమశాఖ రీజినల్ జాయింట్

డైరెక్టర్ ఉమాదేవి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ నుండి ఈ నెల 30వ తేదీ వరకు పోషణ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని గర్భవతులు, బాలింతలు తీసుకున్న పోషక ఆహార పదార్థాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు తయారుచేసిన పోషకాహార వంట పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలివెల చినబాబు, జడ్పీటీసీ మలిశెట్టి వెంకట రమణ, ఎంపిడిఓ జె స్వర్ణభారతి, మెడికల్ వైద్యధికారి పవన్‌కుమార్, వైసిపి మండలపార్టీ అధ్యక్షుడు స్టూనం మహేష్, ఎంపిటిసి కమల్ భాష, సూపర్‌వైజర్ రేవు నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం సుందరీకరణకు చర్యలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లా ముఖ్యపట్టణం మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో నగర సుందరీకరణ పనులు చేపట్టి నగరం ప్రతిష్ఠ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, నగరపాలక సంస్థ సిబ్బందితో సమావేశం నిర్వహించి పట్టణ సుందరీకరణకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగర ప్రవేశ ద్వారాలు ఏర్పాటు తో పాటు, వివిధ ప్రాంతాల్లో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన రహదారులలో సెంట్రల్ లైటింగ్ సజావుగా వెలిగేలా చూడాలన్నారు. కూడళ్లను అభివృద్ధి చేసి పూల మొక్కలతో అందంగా తీర్చిద్దాలన్నారు. శనివారం నగరంలో పర్యటిస్తామని కలెక్టర్ అన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ కార్పొరేషన్, ముడ, టూరిజం, పోలీస్ సంబంధిత శాఖల అధికారులతో త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య సహాయ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు .

సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి గురువారం వెలగపూడి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, పాఠశాల విద్య, ఈక్రాప్ నమోదు, గృహ నిర్మాణం, గడపగడపకు మన ప్రభుత్వం, స్పందన గ్రీవెన్స్, జగనన్నకు చెబుదాం అంశాలపై వివిధ జిల్లాలు సాధించిన ప్రగతి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొని జిల్లా సాధించిన ప్రగతి సిఎస్ కి వివరించారు. జిల్లాలో 209 సచివాలయాలు, 8,235 మంది వాలంటీర్లు నూరు శాతం గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (జి ఈ ఆర్) సాధించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల గృహాల నిర్మాణం పూర్తి లక్ష్యం క్రింద జిల్లాలో పూర్తయిన 21,032 గృహాలలో, 20,847 గృహాలకు తాగునీరు, 20,758 గృహలకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 1343 పాఠశాలల్లో నూరు శాతం విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించినట్లు, 1300 పాఠశాలలో రన్నింగ్ వాటర్ తో గర్ల్స్ టాయిలెట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో పీఎం కిసాన్- ఈ కేవైసీ అధీకృతం 90% పూర్తయినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఎం అండ్ హెచ్వో డాక్టర్ జి గీతాబాయి, డీఈవో తహెరా సుల్తానా, హౌసింగ్ పీడీ జివి సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా మూడవ దశ రీ సర్వే

జిల్లాలోని 136 గ్రామాల్లో మూడవ దశ రీసర్వే పనులు చురుగ్గా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఉన్నతాధికారులకు తెలిపారు. గురువారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి సాయి ప్రసాద్, అదనపు కమిషనర్ ఏఎండి ఇంతియాజ్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూముల రీ సర్వే, భూ హక్కు పత్రాల పంపిణీ పై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుండి మాట్లాడుతూ జిల్లాలో మూడవ దశ రీ సర్వే కార్యక్రమం 136 గ్రామాల్లో ముమ్మరంగా జరుగుతోందన్నారు. అందులో చివరి ఆర్ ఓ ఆర్ ఐదు గ్రామాల్లో పూర్తయిందని, 13 నోటిఫికేషన్ 7 గ్రామాలకు జారీ చేశామని, 31 గ్రామాల్లోని 42,739 ఎకరాల్లో భూమి లెక్క కట్టామని, 73 గ్రామాల్లోని 11,333 ఎకరాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేసామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పి. వెంకటరమణ, భూ సర్వే రికార్డుల ఏడి రంగారావు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ తహసిల్దార్ సురేష్ పాల్గొన్నారు.

నాణ్యమైన పౌష్టికాహారం

విశాలాంధ్ర-పెనమలూరు : ఉత్తమమైన విద్యతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించే విధంగా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, మెరుగైన పౌష్టికాహారంతోనే ఆరోగ్యం, చక్కటి విద్యాభ్యాసం సాధ్యమని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్ద, మధ్యాహ్న భోజన పథక అమలు తీరును స్వయంగా తెలుసుకునేందుకు పెనమలూరు నియోజకవర్గంలోని కానూరు ఏ ఎస్ ఎన్ ఆర్ ఏ జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం కలెక్టర్ పి. రాజాబాబు ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, కానూరు జడ్పీ హైస్కూల్ కు ఆకస్మికంగా వచ్చి గోరుముద్ద పథకం పరిశీలనలో భాగంగా రాగిజావ స్వయంగా సేవించానని అది ఎంతో రుచిగా సంతప్తికరంగా ఉందన్నారు. గోరుముద్ద పథకం కార్యక్రమాన్ని మరింతగా పటిష్టం చేసేందుకు ప్రభుత్వం గత ఆరునెలలుగా రాగిజావ సైతం పిల్లలకు అందజేస్తుందన్నారు. విద్యార్థులంతా జగన్ అన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకంలో భోజనాన్ని ఇష్టంగా తినేలా నాణ్యమైన, రుచికరమైన భోజనం వండి పెట్టాలని స్కూల్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా, డివైఈవో పద్మ రాణి, కానూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, సిబ్బంది తదితరులున్నారు.

సీఎం నీకు రోజులు దగ్గర పడ్డాయి : రావి

విశాలాంధ్ర-గుడివాడ : కక్షతో పాలన చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి డౌన్, డౌన్ నీ పాలనకు రోజుల దగ్గర పడ్డాయి నీకు మళ్ళీ జైయిల్ జీవతం తప్పదని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 9వ రోజు రిలే నిరహరదీక్షలు టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ నాయకుడు కొడాలి రామరాజు అధ్వర్యంలో ఎస్సీ నాయకులు రిలే నిరహరదీక్షలు నిర్వహించారు. దీక్షలు చేస్తున్న ఎస్సీ నాయకులకు పట్టణ, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు కాకర్ల సురేష్, రేమల్లె రజనీకాంత్, పులవర్తి డేవిడ్, పిల్ల సాల్మన్, దాసు శ్యాంప్రసాద్, క్రరే వెంకటగిరి, కంచర్ల సుధాకార్, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో...

మచిలీపట్నం పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి ఆధ్వర్యంలో గురువారం గుడ్లవల్లేరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద చంద్రబాబు విడుదల చేయాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఎఫ్ నాయకులు సురేంద్ర, నారగాని వంశీ, కాసాని శ్రీరామ్, బొర్రా ఆదిత్య, మాదాసు ప్రసాద్, కొసరాజు ఉపేంద్ర, బెజవాడ రాంబాబు, జగదీశ్, ఈడే నాగబాబు, మురాల నరేష్, నాగూర్, పాపారావు, ఇషాక్, భాను, ప్రేమ్, నితీష్ పాల్గొన్నారు.

వెంట్రప్రగడలో ముస్లింలచే రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మండలంలోని వెంట్రప్రగడ గ్రామ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ముస్లిం, మైనార్టీలచే ఒకరోజు రిలే నిరాహార దీక్ష మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా టిడిపి బీసీ విభాగం రాష్ట్ర నాయకులు వీరంకి గురుమూర్తి, పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ విభాగం మండల శాఖ అధ్యక్షుడు గొరిపర్తి రవికుమార్, జడ్పిటిసి మాజీ సభ్యుడు చిలక ఆంజనేయులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలో ఎస్టీ విభాగం నాయకులు

విశాలాంధ్ర-అవనిగడ్డ: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ, ఖండిస్తూ, చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని నియోజకవర్గంలో మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఎస్టీ విభాగం నాయకులు, పాల్గొన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు.

అంబేద్కర్ రాజ్యాంగమే గొప్పది: మాణిక్యాలరావు

విశాలాంధ్ర-గన్నవరం : జగన్, మోడీ కంటే అంబేద్కర్ రాజ్యాంగం గొప్పది అని మాజీ ఎమ్మెల్సీ పిల్లి మాణిక్యాలరావు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం తెలుగుదేశం కార్యాలయం దగ్గర రిలే నిరాహారదీక్ష 8వ రోజు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. పిల్లి మాణిక్యాలరావు సంఘీభావం తెలిపారు.

అయ్యంకిలో పాత కక్షలతో
భార్యాభర్తల దారుణ హత్య

హత్యకు గురైన భార్యాభర్తలు (ఫైల్)

విచారిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

విశాలాంధ్ర-కూచిపూడి : ఆస్తి తగాదాల నేపథ్యంలో కొనసాగిన పాత కక్షలు తో భార్యాభర్తలు దారుణంగా హత్యకు గురైన సంఘటన కృష్ణాజిల్లా మొవ్వమండలంలోని అయ్యంకి గ్రామంలో గురువారం జరిగింది. ఈ హత్యలకు సంబంధించిన పూర్తి వివరాల సమాచారాన్ని పోలీసులు అందించిన మేరకు.... అయ్యంకి గ్రామానికి చెందిన వీరంకి చిన్న ఆంజనేయులు మూడెకరాల ఒక సెంటు వ్యవసాయ భూమి ఉంది. ఆంజనేయులకు ఇద్దరు కుమారులు వీర కృష్ణ, పూర్ణచంద్రరావు,కుమార్తె అమ్ములు ఉన్నారు. ఈ వ్యవసాయ భూమిపై ఏర్పడిన వివాదం నేపథ్యంలో 2008వ సంవత్సరంలో చిన ఆంజనేయులు, 2012లో అతని రెండో కొడుకు పూర్ణచంద్రరావు హత్యకు గురయ్యాడు. ఆస్తి తగాదాలు, పాత కక్షలు నేపథ్యంలో గురువారం వీరంకి వీర కృష్ణ (52), భార్య వీరంకి వరలక్ష్మి (49) హత్యకు గురైనారు. గతంలో హత్యకు గురైన పూర్ణచంద్రరావు భార్య స్వర్ణ తన ముగ్గురు కుమారులతో కలిసి పొలం పట్టాదారు పాస్ పుస్తకాన్ని అప్లై చేయగా వీఆర్వో, ఆర్ఐలు ఈ భూములకులింకు డాక్యుమెంట్లు లేవంటూ తిరస్కరించారు. దీనిమీద వివరణ కోరేందుకు ఆమె తన కుమారులతో కలిసి వీఆర్వో కాలయానికి కార్యాలయానికి వచ్చారు. ఆ సమయంలో అక్కడే ఉన్న వీర కృష్ణకు ముగ్గురు అన్నదమ్ములకు మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదాలు జరిగాయి. ఆ సమయంలోకోపోద్రోక్తులైన అన్నదమ్ములు ముగ్గురు విచక్షణ రహితంగా కత్తులతో నరికి వీర కృష్ణను హత్య చేశారు. అదే సమయంలో గ్రామంలో జరుగుతున్న అన్న సమారాధన ప్రాంతంవద్ద ఉన్న వీర కృష్ణ భార్య వరలక్ష్మిను సైతం కత్తులతో పొడిచిచంపారు హత్యకు గురికాబడిన దంపతులకు కుమారుడు కుమార్తె ఉన్నారు. సంఘటనా స్థలాలను గుడివాడ డి.ఎస్.పి శ్రీకాంత్, పామర్రు సీఐ ఎన్. వెంకటనారాయణ, కూచిపూడి ఎస్సై డి సందీప్ పరిశీలించి విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత గొడవలు ఆస్తితగాదాలు ఈ హత్యలకు కారణమని పేర్కొంటూ హత్యకు గురైన వీర కృష్ణ తమ్ముడి భార్య స్వర్ణ కుమారులు గణేష్, లోకేష్, భువనేష్ లే పక్కా ప్లాన్ ప్రకారం హత్యలు చేసినట్లు వివరించారు. వీరిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని వివరించారు. శవ పంచానామా అనంతరం మృతదేహాలను మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హత్యకు గురైన దంపతులకుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు వివరించారు.

ఉపాధ్యాయుల పనిసర్దుబాటు రద్దు చేయాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రభుత్వం ఉపాధ్యాయులను పనిసర్దుబాటు పేరుతో సుదూర ప్రాంతాలకు పంపటం అన్యాయమని వారి కుటుంబాలను వదిలి వెళ్ళాలంటే ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పనిసర్దుబాటు ఆలోచన రద్దు చేయాలని ఎ.పి.టి.ఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.వి.రామారావు డిమాండ్ చేశారు.గురువారం వీరంకి ప్రాథమిక పాఠశాల లో ఎపిటిఫ్ అత్యవసర సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.జి.టి.లను ఎలాంటి అలవెన్సులు లేకుండా దూర ప్రాంతాలకు ఉన్నత పాఠశాల కు పంపంటం అన్యాయమని గత మూడు నెలలుగా జీతాలు లేకుండా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు ఉపాధ్యాయుల ఇబ్బందులు గమనించాలని కోరారు.గత రెండు రోజుల గా ఎపిటిఫ్ సంఘ క్యాంపెయిన్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి మున్నంగి శ్రీధర్ యం.ఎ.సకలాని కె.సతీష్ కుమార్ కె.ఏడుకొండలు యం.హైదర్ అలి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-కూచిపూడి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జి ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా స్థాయిలో త్వరలో నిర్వహించనున్న స్కూల్ గేమ్స్ పోటీలలో వాలీబాల్ పోటీలకు పెద ముత్తేవి ఎస్ ఎల్ ఎస్ వి విఎస్ ఓరియంటల్ హై స్కూల్ నుంచిఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే మాధవి గురువారం విలేకరులకు తెలిపారు. గుడివాడ డివిజన్ స్థాయి పోటీలు గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగినట్లు ఆమె తెలిపారు. అండర్17 బాలుర విభాగంలో గంద్రపు భరత్, అండర్ 14 బాలికల విభాగంలో చిందాహర్షిణి కృష్ణా జిల్లా జట్లు లో పాల్గొంటారు. వీరిద్దరిని పాఠశాల కరస్పాండెంట్ ముత్తేవిసీతారాం గురూజీ, ప్రధానోపాధ్యాయులు కే మాధవి , పాఠశాల పిడి ఎంఎల్ఎం వర్మ అభినందించారు.

ఆసుపత్రికి ఏసీలు బహూకరణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని కాన్పుల గదులలో ఏసీలు ఆవశ్యకతను గుర్తించినమొవ్వ గ్రామస్థులు మండవ మురళీకృష్ణ (ఒంగోలు) లక్ష రూపాయలు విలువ చేసే ఎల్జి కంపెనీకి చెందిన రెండు ఏసీలను గురువారం అందజేశారు. ఆ పీహెచ్సీలో ఆరోగ్య కార్యకర్తగా కొనసాగుతూ ఏడాది కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షుడుగా నున్న కే రామాంజనేయులు చొరవ మరియు సహకారంతో ఈ రెండు ఏసీలను దాత తరపున సోదరుడైన మండవ ఫణి వైద్యాధికారి డాక్టర్ ఎం వేదరాజుకు అందజేశారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో రోటరీ యూత్ యాక్టివిటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరావు, రోటరీ క్లబ్ పి ఆర్ ఓ పాగోలు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో విద్యాభివృద్ధి

విశాలాంధ్ర-పమిడిముక్కల: దాతల సహకారంతో పాఠశాల లోని విద్యార్థుల విద్యాభివృద్ధి కి తొట్పాటు అవుతుందని వేల్పూరు సర్పంచ్ రత్నం దిలీప్ కుమార్ అన్నారు.గురువారం వేల్పూరు ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు దాత వనంబత్తిన కవిత టైలు గుర్తింపు కార్డులు సమయ సూచిక ని అందజేసారు.ఈ సందర్భంగా ఆమె ను పాఠశాల కమిటీ సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.నాని బాబు సిఆర్పి పి.రవితేజ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుపై హర్షం

విశాలాంధ్ర-గన్నవరం : రెండున్నర దశాబ్దాలకు పైగా డిమాండ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసిందని గురువారం గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ కార్యాలయంలో వైఎస్ఆర్ మహిళ జిల్లా నాయకురాలు సురెడ్డి (పండుమ్మ)అధ్యక్షతన జరిగిన మహిళల కార్యక్రమలో స్వీట్లు తినిపించుకుంటు హర్షం వ్యక్తం చేశారు. గన్నవరం జెడ్పీటీసీ సభ్యులు అన్నవరపు ఎలిజా బెత్ రాణి తెలిపారు. మహిళ రిజర్వేషన్ బిల్లు ఆమోదం ఆనందంగా ఉందని అన్నారు. మన రాష్ట్రంలో మహిళ పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థానిక సంస్థలలో 50 అమలు చేశారని అన్నారు మహిళలకు విద్య అసరా, వంటివి పథకాలు అనేకం అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల వైయస్ ఎంపీపీ సాతులూరు శివ నాగరాజాకుమారి, కేసరపల్లి సర్పంచ్ చేబ్రోలు మౌనిక, వైఎస్ఆర్ మహిళ జిల్లా నాయకురాలు కురాటి అరుణకుమారి ఈదా సుజాత, కునపురెడ్డి రజినీ, తదితరులు పాల్గొన్నారు.

విశ్వభారతిలో ఏఎన్ఆర్ శతజయంతి

విశాలాంధ్ర-గుడివాడ : దాదా సాహెబ్‌ఫాల్కే అవార్డు గ్రహీత పద్మవిభూషణ్ డా॥ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలను గురువారం స్థానిక విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వభారతి స్కూల్ చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విశ్వభారతి స్కూల్ అభివృద్ధికి ఎఎన్ఆర్ ఇచ్చిన సలహాలు సూచనలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్ మంజుల, పాఠశాల సిబ్బంది, అద్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియులు

విశాలాంధ్ర-గుడివాడ : అనాథ మృత దేహానికి అంతక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన జనసేన నాయకుడు సేవకు మరో రూపంగా నిలచిన డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అభినందనీయుడని పలువురు కోనియాడారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో అనారోగ్యంతో ఒక వృద్ధుడు చనిపోవడంతో ఆ ఊరి ప్రజలకు తెలియజేయడంతో ఎవరు రాకపోవడంతో పోలీసుల సూచనలతో జనసేన నాయకుడు మాచర్ల అన్ని తామై అంత్యక్రియులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్కె చేస్తున్న సేవ గొప్పదన్నారు. గుంట కోడూరు గ్రామానికి చెందిన నవగట్ల పాపారావు అనే వ్యక్తి అనారోగ్యంతో చనిపోవడంతో ఆ గ్రామ ప్రజలు ఎవరు పట్టించుకోకపోవడంతో, వెంటనే స్పందించి ఆర్కె అంతక్రియులు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, శివ, చరణ్, జన సైనికులు పాల్గొన్నారు.

అమెజాన్ మల్టీ ఛానల్ ఫుల్ ఫిల్మెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో మల్టీ ఛానల్ ఫుల్‌ఫిల్‌మెంట్ ని ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. ఈ ఆవిష్కరణతో, డి2సి బ్రాండ్‌లు, తయారీదారులు, పరిశ్రమలలోని రిటైలర్‌లతో సహా విక్రేతలు తమ ఫుల్ ఫిల్మెంట్ కార్యకలాపాలను విప్లవాత్మకంగా మార్చవచ్చు. అమెజాన్ యొక్క భారతదేశ వ్యాప్త కార్యకలాపాలు, అత్యాధునికమైన ఫుల్ఫిల్మెంట్ కేంద్రాలు, వారి స్వంత వెబ్‌సైట్‌లతో సహా విస్తృత శ్రేణి విక్రయ ఛానెల్‌ల నుండి స్వీకరించబడిన కస్టమర్ ఆర్డర్‌లను నిర్వహించడానికి లాజిస్టిక్స్ సామర్థ్యాలను ఉపయోగించుకోవడం ద్వారా తమ కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచుకోవచ్చు. భారతదేశం యొక్క 100 శాతం సేవ చేయదగిన 20 వేలకు పైగా పిన్ కోడ్‌లలో అమెజాన్ యొక్క విస్తృతమైన కవరేజీని అందించడం ద్వారా భారతదేశంలో వారి మార్కెట్ పరిధిని విస్తరించడానికి విక్రేతలను అనుమతిస్తూ, కొత్త వ్యాపార అవకాశాలను తెరుస్తుంది.

ఇగ్నో ప్రవేశాలకు గడువు పొడిగింపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం జులై 2023 సెషన్ కు ఆన్ లైన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, పీ.జీ డిప్లమా, డిప్లమా ప్రోగ్రాంలకు దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం ఇంచార్జ్ రీజనల్ డైరెక్టర్ కె. సుమలత గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.పీ.జి రెండవ సంవత్సరం, డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం, సెమిస్టర్ విధానం లో చదివే విద్యార్థులు కూడా రీరిజిస్ట్రేషన్ ఫీజును ఆన్లైన్ ద్వారా సెప్టెంబర్ 30వ తేదీ వరకు చెల్లించవచ్చని తెలిపారు.అలాగే డిసెంబర్ 2023 లో జరిగే టర్మ్ ఎండ్ పరీక్షలకు హాజరయ్యే డిస్టెన్స్, ఆన్ లైన్ విద్యార్థులు పరీక్ష ఫీజును ఆన్ లైన్ ద్వారా అక్టోబర్ 15 వరకు చెల్లించవచ్చన్నారు.ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియచేసారు.

గుడివాడ రూరల్ సీఐగా ఏసుబాబు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ సిఐగా కొండా ఏసుబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఏసుబాబు గతంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ నుండి బదిలీపై గుడివాడ రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టారు.

అవనిగడ్డలో డాక్యుమెంట్ రైటర్లు పెన్ డౌన్

విశాలాంధ్ర-అవనిగడ్డ: రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశపెట్టిన 2.0 విధానంతో డాక్యుమెంట్ రైటర్స్ వ్యవస్థ తుడిచిపెట్టుకు పోయే ప్రమాదం ఉందని డాక్యుమెంట్ రైటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా అవనిగడ్డలో డాక్యుమెంట్ రైటర్లు పెన్ డౌన్ నిర్వహించారు. మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది ఉపాధి కోల్పోతారని అన్నారు. డాక్యుమెంట్ రైటర్లు, అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, టైపిస్టులు, జిరాక్స్ సెంటర్ల వారందరి పొట్ట కొట్టేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఉందన్నారు. తక్షణమే 2.0 విధానం తొలగించి పాత విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-అవనిగడ్డ: అవనిగడ్డ మూడో వార్డు చెందిన అన్నపురెడ్డి రాజేష్ బుధవారం రాత్రి విజయవాడ నుండి అవనిగడ్డ వస్తున్న తరుణంలో ఐలూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతించాడు రాజేష్ నూతనంగా ఉద్యోగంలో జాయిన్ అయి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది మృతి చెందిన రాజేష్ భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు. రాజేష్ మృతితో అవనిగడ్డలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

టీడీపీ నేతకు పితృవియోగం



వెంకటేశ్వర్లు (ఫైల్)

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండల టీడీపీ అధ్యక్షుడు మట్టా వేణుగోపాలరావు తండ్రి వెంకటేశ్వర్లు(85) బుధవారం సాయంత్రం మరణించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వెంకటేశ్వర్లు భార్య మట్టా ధనలక్ష్మి గత జిల్లాపరిషత్తులో సభ్యురాలిగా పనిచేశారు. కుమారుడు వేణుగోపాలరావు గతంలో కొండపర్వ గ్రామ ఎంపీటీసీ సభ్యునిగా పనిచేయగా, కోడలు సుజాత కొండపర్వ గ్రామసర్పంచిగా గతంలో పనిచేశారు. వెంకటేశ్వర్లు మరణ సమాచారం తెలిసిన పలువురు టీడీపీ నేతలు, ప్రముఖులు ఆయన మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

- ట్రూ అప్, ఫిక్సిడ్ ఛార్జీలు రద్దు చేయాలి
- స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి
- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ట్రూ అప్, ఫిక్సిడ్ ఛార్జీలు రద్దుచేయాలని, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల పెంపు, ట్రూ అప్ చార్జీలు, ఫిక్సిడ్ చార్జీల పేరుతో ప్రజలపై భారీగా భారాలు మోపడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ వన్ టౌన్ చేపల మార్కెట్ వద్ద ఉన్న విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు పెంచినప్పుడు నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారని చెప్పారు. ప్రజలపై చంద్రబాబు బాదుడే బాదుడు అంటూ ఊరూరు తిరిగి నిరసనలు తెలిపారని, తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లలోపు ఉచితంగా కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోని వచ్చిన తర్వాత తన హామీలను విస్మరించి రకరకాల పేర్లతో ప్రజలపై పెనుభారం మోపుతున్నారని విమర్శించారు. విద్యుత్ పంపిణీ సంస్థలకు నష్టాల పేరుతో ఏకంగా 2014-2019 మధ్య వినియోగించిన కరెంట్ కు కూడా ట్రూ అప్ చార్జీల పేరుతో భారీగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు కొత్త కనెక్షన్ తీసుకునే సమయంలో ఫిక్సిడ్ చార్జీలు వసూలు చేస్తారని, ఇప్పుడు విచిత్రంగా దశాబ్దాలుగా ఉన్న కనెక్షన్లకు కూడా వందలాది రూపాయలు చొప్పున ప్రతి నెలా వసూలు చేయడం దుర్మార్గమని అగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్‌ను గాలికొదిలేశారని, వందలాది రూపాయలు బిల్లులు చూసి వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, మళ్లీ అంధకారంలో పేదలు మగ్గే పరిస్థితిని ఈ ముఖ్యమంత్రి కల్పిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి విద్యుత్ సంస్కరణల అమలు చేస్తే నాడు కమ్యూనిస్టులతో పాటు కాంగ్రెస్ శాసనసభ పక్ష నాయకుడిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా తీవ్రంగా వ్యతిరేకించారని, పెద్ద ఎత్తున సాగిన పోరాటాల్లో ప్రజల పక్షాన నిలిచారని గుర్తు చేశారు. కానీ నేడు రాజశేఖరరెడ్డి కుమారుడు సీఎం వైఎస్ జగన్ మాత్రం కేంద్రంలో మోదీ సర్కార్ ప్రైవేట్ సంస్థలకు మేలు చేసేలా అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలను రాష్ట్రంలో వేగంగా అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తండ్రి రాజశేఖరరెడ్డి ఆశయాలకు జగన్ తూట్లు పొడుస్తూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తూ ప్రజలపై భవిష్యత్తు పెను బారం మోపేందుకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. ఇప్పటికైనా సీఎం జగన్ తన విధానాలనుమార్చుకుని విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ట్రూ అప్, ఫిక్సిండ్ చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ను నిలిపివేసి ప్రజల పక్షాన నిలవాలని కోరారు. నగర కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు మాట్లాడుతూ పెంచిన కరెంటు చార్జీలు తగ్గించకపోతే నాడు చంద్రబాబు నాయుడుకు పట్టిన గతే వైసిపి. ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం 37 డివిజన్ పార్టీ కార్యదర్శి రాచాకుల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పొట్లూరు చిన్న, అప్పారావు, బి. సత్యనారాయణ, కొట్టు విజయలక్ష్మి, మహిళా సమైక్య డివిజన్ కార్యదర్శి బంక ఝాన్సీ లక్ష్మి. నగర యువజన సమైక్య నాయకులు లంకె సాయి, బి.శివకుమార్. తదితరలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

అంబేద్కర్ స్మృతి వనం సుందరీకరణ పనులు తనిఖీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను మున్సిపల్ శాఖా స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి గురువారం తనిఖీ చేశారు. స్మృతివనం పనులు, అంబేద్కర్ విగ్రహం ఏర్పాట్లు, విగ్రహం పెయింటింగ్ పనులు, థియేటర్‌లోపల జరుగుతున్న పనులను పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ హరిత హారంను వెదురు ఫ్రేమ్‌లో బొగెన్విలేయా మొక్కలు నాటి వాటి చుట్టూ గులకరాళ్ళు ఏర్పాటు చేయాలని, పలు ప్రదేశాల్లో రంగు రంగుల పూల మొక్కలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. స్మృతివనంలో హరితహారం, వాటర్ ఫౌంటైన్ పనులు తుదిదశలో ఉన్నాయని సీఎస్‌కు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ పుండ్కర్ వివరించారు. అనంతరం పీడబ్ల్యూడీ గ్రౌండ్స్ చుట్టూ జరుగుతున్న ఫూట్‌పాత్ పనులను పరిశీలించి నత్తనడకన పనులు జరుగుతుండటంతో అసహనం వ్యక్తం చేశారు. పీడబ్ల్యూడీ గ్రౌండ్ కూడలి చుట్టూ బ్యూటిఫికేషన్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేపీసీ పీడీ కే.అనిల్‌కుమార్, మేనేజర్ కే.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0లో మానవహారం, ర్యాలీలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0లో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని మూడు సర్కిల్స్‌లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 34వ డివిజన్‌లోని మీసాల రాజారావు బ్రిడ్జి, ఫ్రూట్ మార్కెట్ వద్ద స్థానిక కార్పొరేటర్ బీ.పుణ్యశీల, 40వ డివిజన్‌లో భవానీఘాట్, నారాయణ కళాశాల, ఎస్ఆర్ఐ జూనియర్ కళాశాల వద్ద కార్పొరేటర్ వై.అంజనేయరెడ్డి, 58వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజరెడ్డి, 59వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎం.షహీనా సుల్తానా, 36వ డివిజన్ కార్పొరేటర్ బీ.గోవిందు ఎంకే బేగ్ పాఠశాల, వివేకానంద, శారద కళాశాల వద్ద, పటమట రైతు బజార్ పక్కన ఉన్న ఇండోర్ స్టేడియం వద్ద సర్కిల్-3 జోనల్ కమిషనర్-3 కృష్ణ ర్యాలీలకు జెండా ఊపి స్వచ్ఛతా హి సేవ కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ ఈ ఏడు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు డీడీడబ్ల్యూ అండ్ ఎంఓయూ సంయుక్త అధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్లు సురేష్‌బాబు, రామకోటేశ్వరరావు, ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సూపర్వైజర్లు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ యాప్‌లతో సాగుతున్న అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకుందాం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): రెండు తెలుగు రాష్ట్రాలలో ఆన్‌లైన్ లోన్‌యాప్, హనీ ట్రాప్, ఆన్‌లైన్ సెక్స్ ద్వారా అనేక మంది విద్యార్థులు, యువత బలైపోతున్న ఘటనలు ఉన్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సామాజిక మాధ్యమాల సమన్వయకర్త మందగళ్ళ సాయికుమార్ ఆరోపించారు. బాధితులకు ఏఐఎస్ఎఫ్ పక్షాన అండగా నిలబడతామని భారోసా ఇచ్చారు. స్థానిక దాసరిభవనంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాయి కుమార్ మాట్లాడుతూ లోన్‌యాప్‌లకు ఎటువంటి అనుమతి లేకుండా విచ్చలవిడిగా నడుస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోపోవడం ప్రభుత్వాలు సరైనది కాదన్నారు. లోన్ యాప్ లు ద్వారా డబ్బులు తీసుకుని కట్టలేక ఇబ్బంది పడుతూ ఉన్నారని ఫోటోలు మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమంలో పెట్టి వాళ్ళు పెట్టే మానసికంగా హింస, ఇబ్బందుల్ని తట్టుకోలేక అనేక మంది విద్యార్థి, యువత ఆత్మహత్యకు పాల్పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.

ఆన్ లైన్ ద్వారా అప్పు తీసుకున్న వారు అదే యాప్ ద్వారా పదివేల రూపాయల అవసరమైతే 5500 రూపాయలు మాత్రమే వస్తున్నాయని, అలా అప్పు తీసుకున్న వాళ్లు ఒక వారంలోనే పదివేల రూపాయలు తిరిగి చెల్లించలేని యెడల వచ్చే వారానికి 20 వేల రూపాయలతో పాటు అదనంగా రెండు వేల రూపాయలు కట్టవలసి వస్తుందని వివరించారు. అటువంటి యాప్‌లతో నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఇదే రీతిలో ఆన్ లైన్ సెక్స్ పేరుతో ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ లో ప్రకటనలు రావడం ద్వారా వాటిని డౌన్లోడ్ చేయడంతో ఫేస్బుక్ ప్రొఫైల్ ఉన్న ఫోటోలు తీసుకుని న్యూడ్ ఫోటోలుగా చిత్రీకరించి దీని ద్వారా బ్లాక్ మెయిల్ చేయడంతో అనేకమంది ఆన్ లైన్ సెక్స్ పేరుతో బలైపోతున్నారని అన్నారు. ఇటువంటి ఆన్లైన్ లోన్ యాప్, హనీ ట్రాప్ ఇలా అనేక రకాల యాప్స్ పేరుతో ఆన్లైన్ సెక్స్ పేరుతో మానసికంగా ఇబ్బంది పడుతున్న వాళ్ళు మీ యొక్క జిల్లాల్లోని పోలీసు అధికారులకు సంప్రదించాలని లేకపోతే అటువంటి బాధితుల కోసం నిరంతరం అఖిల భారత విద్యార్థి , యువజన సమాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మా నాయకత్వం పనిచేస్తుందని ఇలాంటి యాప్ లు ద్వారా ఇబ్బంది పడుతున్న వారు 9133638567కు సమాచారం ఇస్తే గోప్యంగా ఉంచి మీ యొక్క సమస్యను పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు అయ్యప్ప, కార్యదర్శి చందు పాల్గొన్నారు.

గురజాడ స్ఫూర్తిని ముందుకు నడిపించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వెలుగుజాడగా పేరు పొందిన మహాకవి గురజాడ వేంకట అప్పారావు చైతన్య స్ఫూర్తితో ముందుకు నడవాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సూచించారు. గురజాడ 161వ జయంతి సందర్భంగా గురువారం నగరంలో 2 కే రన్ నిర్వహించారు. నగర ప్రముఖులు, సాహిత్య సాంస్కృతిక సంఘాలు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు విద్యా సంస్థల నుండి దాదాపుగా వెయ్యి మంది విద్యార్థులు, బాలలు కూడా పాల్గొన్నారు. స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద నుండి ప్రారంభమైన రన్ గిరిపురం, కస్తూరిబాయిపేట, మొగల్ రాజపురం అక్కడ నుండి తిరిగి స్టేడియం వద్దకు చేరుకుంది. విద్యార్థులుసంఘ సంస్కర్తల చిత్రపటాలను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ప్రముఖ విద్యావేత్త ఎమ్‌సీ.దాస్ మాట్లాడుతూ దేశభక్తి గీతాలను ఆలపించటంతో పాటు ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జాషువా సాంస్కృతిక సంస్థ, జీఆర్‌కే ఫౌండేషన్, ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్స్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరుచూరి అజయ్‌కుమార్, అరసం అరుణకుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్.సాయికుమార్ అయ్యప్ప, మాజీ మేయర్ జంధ్యాల శంకర్, ఇతర సంస్థల నుండి పీ.మధు, జీ.నారాయణ, పీ.మురళీకృష్ణ, కే.స్వరూపరాణి పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లు పరిశీలించిన వీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం పరిశీలించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబందించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లును పరిశీలించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవరంలోని 23వ డివిజన్ సత్యనారాయణపురం బీఆర్‌టీఎస్ రోడ్డు ఫూడ్ కోర్ట్ వద్ద వెనుకవైపు ఉన్న రైల్వే కమ్యూనిటి హాల్స్‌ను, 23వ డివిజన్ డీఎస్‌పీ ఆఫీసు ఎదురుగా ఉన్న రైల్వే కమ్యూనిటి హాల్‌లోని పోలింగ్‌స్టేషన్లులో ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, ఇతర సదుపాయాలు కల్పించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మరమతులు ఉంటే సంబందిత ఏఈల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని ఆదేశించారు.

సేవలతోనే గుర్తింపు సాధ్యం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ప్రజలకు క్షేత్రస్థాయిలో చేసే సేవల ద్వారానే అధికారులు గుర్తింపును సాధిస్తారని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. విస్సన్నపేట పంచాయతీ కార్యనిర్వహణాధికారిగా కొద్దికాలం వరకు బాధ్యతలు నిర్వర్తించిన బిఎస్ఎస్.శ్రీనివాస్ ఇటీవల పదోన్నతిపై తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంకు బదిలీ అయిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఆయనను గురువారం విస్సన్నపేటలోని సచివాలయం వద్ద పలువురు ఘనంగా సన్మానించారు. మృదుస్వభావంతో, ప్రజాసమస్యల పరిష్కారంలో శ్రీనివాస్ చూపిన చొరవను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి, ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, గ్రామీణాభివృద్ధి అధికారి ఝాన్సీరాణి, పలుశాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఆగని వేలిముద్ర మోసాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: వేలిముద్రలు తస్కరించి, బ్యాంకు ఖాతాల్లో నగదు మాయం చేస్తున్న ముఠాల ఆగడాలు విస్సన్నపేటలో ఇంకా కొనసాగుతూనే ఉన్నారు. గతంలో మండలంలోని పలువురి వేలిముద్రల ఆధారంగా వారి ఖాతాల్లో నగదు మాయం చేసిన విషయమై, 'విశాలాంధ్ర'లో కథనం ప్రచురితమైంది. ఈ క్రమంలో కొందరు బాధితులు తమకు న్యాయం చేయాలని ఇటు బ్యాంకు అధికారులు, అటు పోలీసులను ఆశ్రయించారు. వేలిముద్రలను ఎక్కడి నుంచి చోరీ చేస్తున్నారన్న విషయమై ఇంతవరకు స్పష్టమైన సమాచారం మాత్రం అందటంలేదు. తాజాగా వేలిముద్ర ఉపయోగించి, తన ఖాతాల్లో తనకు సంబంధం లేకుండా నగదు చోరీ చేసినట్లు ఒక వైద్యారోగ్యశాఖ ఉద్యోగి బ్యాంకు, పోలీసు అధికారులను గురువారం ఆశ్రయించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో విస్సన్నపేటలోని స్టేట్‌బ్యాంకు ఖాతాలో తనకు ఉన్న ఖాతా నుంచి రూ.10వేలు చోరీకి గురైనట్లు బ్యాంకు నుంచి వచ్చిన ఎస్ఎమ్ఎస్‌తో గుర్తించానన్నారు. ఈ విషయమై వెంటనే బ్యాంకు అధికారుల వద్దకు వెళ్లి విచారిస్తుండగానే 15 నిమిషాల వ్యవధిలోనే ఇదే గ్రామంలో కెనరా బ్యాంకులో తనకు ఉన్న మరో ఖాతా నుంచి వేలిముద్ర ఆధారంగా మరో రూ.10వేలు చోరీకి గురైనట్లు సమాచారం అందిందన్నారు. ఈ రెండు చోట్ల తన వేలిముద్ర చోరీ చేసి దాని ద్వారా నగదు డ్రా చేసినట్లు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. నగదు తన ఖాతా నుంచి ఏఈపిఎస్ అనే పేరుతో డ్రా జరిగినట్లు బ్యాంకు అధికారుల ద్వారా తెలిసిందన్నారు.

చంద్రబాబు అరెస్టు దుర్మార్గం : సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ : రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని 'మేము సైతం బాబు కోసం' అంటూ కొనసాగు తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 9వ రోజు దీక్షలో జరిగింది. చందర్లపాడు మండలం తెదేపా నేతలు మరియు జనసేన నేతలకు స్థానిక తెదేపా మరియు జనసేన నేతలతో కలిసి దండలను వేసి దీక్షను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన ఎన్ని పీటి వారెంట్లు ఇచ్చిన చంద్రబాబు గారు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఖండిస్తున్నారు. సైకో ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ప్రజలందరూ పోరాటాలు చేయాలి.ఓటు అనే ఆయుధంతో సైకోను ఈ రాష్ట్రం నుంచి తరిమి కొడదాం. వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలుపుదాం.

గాంధీ విగ్రహం వద్ద నిరసన

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తూర్పు బజార్ లోని గాంధీ విగ్రహం వద్ద న్యాయం జరగాలని. చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. గజ్జి. కృష్ణ మూర్తి. గింజపల్లి. వెంకటేశ్వర రావు. మాజీ జెడ్ పి టీ సీ. గింజపల్లి. శ్రీదేవి.కొత్త పల్లి. సతీష్ కుమార్. నల్లపు నేని. కొండా. చుంచు. రమేష్. గింజపల్లి. స్నివాసరా వు. సముద్రాల. రామారావు. నల్లప్పునేని. తిరుపతి రావు.గుగులోత్. రమేష్. ముళ్ల పాటి. రాము. కంచ పోగు. రవి.ఎస్ కె. చిన్నా. బొల్లం. గోపి. చి రంజీవి. గోపాలరావు. తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంటర్ విద్యార్థినీ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కొండపల్లి బొమ్మలకాలనీకి చెందిన వైష్ణవి తాడిగపడలోని ఓ ప్రైవేట్ కళాశాలలో హాస్టల్ ఉంటూ బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. వినాయక చవితికి కళాశాలకు సెలవు కావడంతో ఇంటికి వచ్చింది. ఇంటిలోని ఒక రూమ్‌లో చీరతో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎంతసేపటికి బయటకు రాకపోయేసరికి కుటుంబ సభ్యులు ఇంటి తలుపులు పగలకొట్టి చూడగా ఫ్యానుకు వెళాడుతూ కనిపించింది. వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లైన ఆడపిల్లలకు ఓటు తొలగింపు

విశాలాంధ్ర-గంపలగూడెం : పెళ్లి పేరుతో ఓట్ల తొలిగింపు కార్యక్రమం మండలంలోని గాదేవారి గూడెం గ్రామపంచాయతీలో గురువారం జరిగింది. నెల క్రితం బి ఎల్ ఓ ఓట్ల ఎంక్వైరీ చేయడం జరిగింది. బిఎల్ఓ మరియు ఐదుగురు వీఆర్వోలు ఎంక్వైరీ పేరుతో గ్రామంలో మరల ఈరోజు ఆడపిల్లలకు పెళ్లయిందని ఇక్కడ ఓటు ఉంచము అని కాళీ 7 పారంలు తీసుకొని ఇళ్ల దగ్గరికి వెళ్లి ఇంటి దగ్గర ఉన్న తల్లిదండ్రులతో సంతకాలు చేయించుకోబోయారు. ఇంతకు మునుపే బి ఎల్ వో ఎంక్వయిరీలో మాకు వేరే చోట ఎక్కడ ఓటు లేదు మాకు గాదేవారిగూడెంలోనే ఓటు కావాలని తెలిపారు. అయినా ఏకపక్షంగా ఓట్లు తొలగింపు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టడంతో ఓట్లు తొలగింపు ఆపివేయాలని గ్రామ సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు ,మరియు జనసేన మండల పార్టీ అధ్యక్షులు చింతలపాటీ. వెంకటకృష్ణారావు, టిడిపి నాయకులు పసుపులేటి. కృష్ణారావు , గ్రామ ప్రజలు వీఆర్వోలకు, బి ఎల్ వో కు తెలియజేశారు.

యువకుల పరస్పద దాడి- ఆలస్యంగా వెలుగులోకి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): యువకులు పరస్పర దాడులకు దిగ్గారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో యువకుల ఘర్షణ వీడియా వైరల్ కావడంతో వెలుగలోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లితే కబేళా, ఉర్మిళానగర్‌ల ప్రాంతాలకు చెందిన ఉదయ్, చరణ్, కార్తీక్, అవినాష్, కుషల్, నాగతేజ, నాగేంద్రబాబులు పరస్పద దాడులకు తెగబడ్డారు. ఒకరి పై దాడి చేస్తున్న సమయంలో మరోకరు వీడియోలు తీసారు. ఈ ఘటన జూలై 15వతేదీన జరిగింది. వీడియో సోషల్ మీడియాలో గురువారం బయటకు రావడంతో వెలుగులోకి వచ్చింది. స్పందించిన ఎస్‌బీ అధికారులు, సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెంటనే వీడియోలో ఉన్న యువకులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, సామరంగంచౌక్, కొత్తపేట కాపురస్తులు **వరదా సీతారామ మహాలక్ష్మి ప్రియాంక, భర్త సామినేని ప్రణీత్ దర్శన్,** నా క్లయింట్ సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా..,

ఎన్.టి.ఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, చెవుటూరు గ్రామ కాపురస్తులు **అనుమోలు వెంకటేశ్వరరావు, తండ్రి (లేటు) గోపయ్య గారికి** చెందిన మైలవరం సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని చెవుటూరు గ్రామం **ఆర్.ఎస్.నెం 435** సర్వేలోని 2 ఐటమ్స్‌గా 2 ఎకరాల భూమిని విక్రయ దస్తావేజు చేయుటకు నిర్ణయం తీసుకున్నారు. సదరు భూమిపై ఏ విధము అయిన అక్షేపణలు ఏమైనా వున్నా తనఖాలు, తాకట్టులు, ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ఈ నోటీసు తేదీ నుండి 10 రోజుల లోపు ఈ క్రింది అడ్రసుకు తెలుపగలరు. తరువాత వచ్చు ఎటువంటి అభ్యంతరాలు నా క్లయింట్‌ను బైండోవర్ చేయజాలవు. ఈ దిగువ వున్న భూమికి హద్దులు:

1వ అయిటం : చెవుటూరు గ్రామ ఆర్.ఎస్. **నెం.435 దాఖల య.1.93 సెంట్లుకు** హై **0.781**ర్సు స్థిరాస్తి శేరి పల్లం భూమికి **హద్దులు: తూర్పు :** చెవురు అలుగు భూమి, **దక్షిణం:** పజ్జూరు రాంబాబు, చోడవరపు విజయ్ కుమార్ వగైరాల భూమి, **పడమర:** షేక్ హుస్సేన్ సాహెబ్, షేక్ సైదులు వగైరాల భూమి, **ఉత్తరం:** చెరువు అలుగు భూమి.

2వ అయిటం : చెవుటూరు గ్రామ ఆర్.ఎస్. **నెం. 435 దాఖల య.0.07 సెంట్లుకు** హై **0.028**ర్సు స్థిరాస్తి శేరి పల్లం భూమికి **హద్దులు: తూర్పు :** షేక్ హుస్సేన్ సాహెబ్, షేక్ సైదులు వగైరాల భూమి, **దక్షిణం :** తుమ్మల చెరువు, **పడమర :** తుమ్మల చెరువు, **ఉత్తరం :** చెరువు అలుగు భూమి.

1,2 అయిటముల వెరశి 2 ఎకరాల పల్లం భూమిని రివారుజు దారి హక్కులు, కాలినడక హక్కులు, యావత్తు ఈజ్మెంట్ హక్కులు, నీటి హక్కులతో విక్రయ దస్తావేజు ఏర్పాటు చేయట జరుగుతుంది.

పాపులూరి శేషగిరిరావు, పాపులూరి పద్మశ్రీ, శివదాసం శివకృష్ణ, న్యాయవాదులు, మైలవరం. సెల్ : 9848211112

అచ్యుతరావుకు రఘురాం పరామర్శ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : అనిగండ్లపాడు గ్రామంకు చెందిన తిరుపతమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ అత్తులూరి అచ్యుతరావు ఇటీవల ప్రమాదవశాత్తు జారిపడి కాలికి దెబ్బతగిలింది. విషయం తెలుసుకున్న ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురాం గురువారం స్వగృహానికి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ : సూర్యారావుపేట సెక్షన్, సీతారామపురం సబ్ స్టేషన్, 11కేవీ సూర్యారావుపేట ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, మైంటెనెన్సు నిమిత్తము శుక్రవారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడునని ఏపీసీపీడీసీయల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బీవీ.సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు :- దుర్గాఅగ్రహారం కాలువగట్టు, సీతారామపురం వీఎంసీ డ్రైనేజీ, కొత్తవంతెన రోడ్, జనతా ప్రెస్ రోడ్, కాట్రగడ్డ వారి వీధి, అంకమ్మ తల్లి టెంపుల్ ఏరియా, దాసరి వారి వీధి, సూర్యనారాయణ వీధి, జడగం వారి వీధి, వేమూరి వారి వీధి, ఏలూరు రోడ్ ఆంజనేయ స్వామి టెంపుల్ ఏరియా, డోర్నకల్ రోడ్ వీధిరాజు మేడ ఏరియా, గోపరాజు రామచంద్రరావు రోడ్ ఏరియాలలో విద్యుత్ సరఫరా ఆపబడునని పేర్కొన్నారు. ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఓటింగ్ కేంద్రాలపై సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం వీఎంసీలోని కమిషనర్ చాంబర్‌లో రాజకీయ పార్టీ ప్రతినిధులు, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు ఉన్న 1400 ఓటర్లు దాటిన కేంద్రాల్లోని ఓటర్లను మరో కేంద్రంగా చేయాలనే నిర్ణయాన్ని జిల్లా ఎన్నికల అధికారి నిర్ణయం మేరకు 1500 ఓటర్లు దాటిన కేంద్రాలను పరిగణలోకి తీసుకుని విభజించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధుల అభ్యర్థన మేరకు 2 కిలో మీటర్ల దూరంగా ఉన్న పోలింగ్ స్టేషన్లను, పోలింగ్ ఏరియాకి దగ్గరగా మార్పు చేసేందుకు ప్రస్తుత పోలింగ్ స్టేషన్‌ల స్థితిని బట్టి క్రొత్తగా ప్రతిపాదించటం, పోలింగ్‌స్టేషన్లు పేర్లు మార్పు చేయటం, కొత్తగా పోలింగ్‌స్టేషన్‌లను ఏర్పాటుకు, ఓటర్లు 1500కి మించి ఉన్న పోలింగ్‌స్టేషన్‌లను రెండుగా చేసేందుకు ప్రతిపాదనలపై చర్చించారు. పోలింగ్‌స్టేషన్లు స్థితి, భౌతిక స్థితిగతులను పరిశీలనచేసి చెక్ లిస్ట్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల, సిటీ ప్లానర్ ప్రసాద్, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

In the Court of the VII Addl District Judge At Vijayawada
I.A.No.608/2019 in O.S.No.71/2019

Between:
1. Cherukupalli Lakshmi Narasamma, alias Sarada
2. Boddupalli Usha Gopal
3. Cherukupalli Lakshmana Roy Sastry
4. Ponnapalli Indumathi
5. Cherukupalli Chandra Sekhar

- Petitioners/Plaintiffs

And

1. Gadepalli Kameswara Rao, S/o. Late Anantha Rama Murthy, D.No.6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyd - 533082.
2. Gadepalli Sri Vamshi, S/o. Kameswara Rao, D.No. 6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyd - 533082.

- Respondents/Defendants

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనరు మీపై Ad-Interium Injunction కొరకు పై నెంబరు దావాలో పిటిషను దాఖలు చేసుకొనియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **ది. 3-10-2023వ తేదీ ఉదయం 10.30గం॥లకు** మీరు స్వయంగాగానీ లేదా న్యాయవాది గారి ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ధారా సత్యనారాయణ, న్యాయవాది, గోపాల్‌రెడ్డి రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ. సెల్ : 9440320435.
విజయవాడ 15-9-2023

In the Court of the VII Addl District Judge At Vijayawada
I.A.No.610/2019 in O.S.No.71/2019

Between:
1. Cherukupalli Lakshmi Narasamma, alias Sarada
2. Boddupalli Usha Gopal
3. Cherukupalli Lakshmana Roy Sastry
4. Ponnapalli Indumathi
5. Cherukupalli Chandra Sekhar

- Petitioners/Plaintiffs

And

1. Gadepalli Kameswara Rao, S/o. Late Anantha Rama Murthy, D.No.6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyd - 533082.
2. Gadepalli Sri Vamshi, S/o. Kameswara Rao, D.No. 6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyd - 533082.

- Respondents/Defendants

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనరు మీపై Ad-Interium Injunction కొరకు పై నెంబరు దావాలో పిటిషను దాఖలు చేసుకొనియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **ది. 3-10-2023వ తేదీ ఉదయం 10.30గం॥లకు** మీరు స్వయంగాగానీ లేదా న్యాయవాది గారి ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ధారా సత్యనారాయణ, న్యాయవాది, గోపాల్‌రెడ్డి రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ. సెల్ : 9440320435.
విజయవాడ 15-9-2023

In the Court of the VII Addl District Judge At Vijayawada
OS No. 71/2019

Between:
1. Cherukupalli Lakshmi Narasamma, alias Sarada
2. Boddupalli Usha Gopal
3. Cherukupalli Lakshmana Roy Sastry
4. Ponnapalli Indumathi
5. Cherukupalli Chandra Sekhar

- Plaintiffs

And

1. Gadepalli Kameswara Rao, S/o. Late Anantha Rama Murthy, D.No.6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyd - 533082.
2. Gadepalli Sri Vamshi, S/o. Kameswara Rao, D.No. 6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyd - 533082.

- Defendants

పై నెంబరు దావా ప్రతివాదులపై విజయవాడ నిడమనూరు గ్రామంలో **ఆర్.ఎస్.నెం.122/1బి మరియు ఆర్.ఎస్.నెం.122/2 దాఖలా యం.1.50 సెంట్ల** భూమికి వాదులు హక్కుదారులుగా ఓ డిక్లేర్ చేయుమని మరియు ఇతర పరిహారములు కోరుచూ పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదులకు ఏళ్టి అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకునే నిమిత్తం **ది. 3-10-2023వ తేదీ ఉదయం 10.30గం॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగాగానీ లేదా న్యాయవాది గారి ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ధారా సత్యనారాయణ, న్యాయవాది, గోపాల్‌రెడ్డి రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ. సెల్ : 9440320435.
విజయవాడ 15-9-2023

జీ తెలుగులో అన్నీ మంచి శకునములే

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఫ్యామిలీ అండ్ ఎమోషనల్ డ్రామా అన్నీ మంచి శకునములే సినిమాని వరల్డ్ ప్రీమియర్ గా ఈ ఆదివారం జీ తెలుగు అందిస్తోందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు అనిల్ రావిపూడి, ఎస్ఎస్ థమన్ ముఖ్య అతిథులుగా సరదా ఆటలు, పాటలతో సాగే 'పదమటి సంధ్యారాగం-గణేష్ సంబరం', సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో వీక్షకులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బాలయ్య బాబుతో చేసిన రీల్ గురించి పలు విశేషాలను పంచుకుంటారన్నారు. అనిల్ రావిపూడి, టెలివిజన్ సూపర్స్టార్ నిరుపమ్ పరిటాల, చైత్రా రాయ్ ప్రదర్శన హృదయాలను హత్తుకుంటుందని వివారించారు. ఈ కార్యక్రమానికి పాపులర్ జంట రవి కృష్ణ, నవ్య స్వామి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారని తెలిపారు.

కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, షటిల్, యోగపోటీలు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం బాలుర పాఠశాల క్రీడా ప్రాంగణంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం నాడు అండర్ 14,17 బాలికలకు నియోజక వర్గ స్థాయి కబడ్డీ, ఖో ఖో, త్రో బాల్ బాడ్మింటన్, షటిల్ యోగ తదితర క్రీడాంశాలలో ఎంపికలు నిర్వహించినట్లు గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు పత్రికలకు తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను గుర్తించి నియోజక వర్గ జట్టుకు ఎంపిక చేసినట్లు అయన తెలిపారు. త్వరలో ఈ జట్లు జిల్లా స్థాయి ఎంపికలకి పంపబడతాయని నాగరాజు తెలిపారు.అలాగే నియోజక వర్గ స్థాయి అథెలిటిక్స్ ఈనెల 23 న గన్నవరం లో జరుగుతాయని ధనియాల వివరించారు.

రేపు గన్నవరంలో అథ్లెటిక్స్‌పోటలు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం బాలుర పాఠశాల క్రీడా ప్రాంగణంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం అండర్ 14,17 బాలికలకు నియోజక వర్గ స్థాయి కబడ్డీ, ఖో ఖో, త్రో బాల్ బాడ్మింటన్, షటిల్ యోగ తదితర క్రీడాంశాలలో ఎంపికలు నిర్వహించినట్లు గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు పత్రికలకు తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను గుర్తించి నియోజక వర్గ జట్టుకు ఎంపిక చేసినట్లు అయన తెలిపారు. త్వరలో ఈ జట్లు జిల్లా స్థాయి ఎంపికలకి పంపబడతాయని నాగరాజు తెలిపారు.అలాగే నియోజక వర్గ స్థాయి అథెలిటిక్స్ ఈనెల 23 న గన్నవరం లో జరుగుతాయని ధనియాల వివరించారు.

అవనిగడ్డ యువ రచయిత్రి రేపల్లె జాహ్నవి శ్రీనివాస్‌కు అంతర్జాతీయ నారీసాహిత్య భేరీలో పాల్గొనేందుకు ఆహ్వానం

విశాలాంధ్ర-అవనిగడ్డ: అవనిగడ్డకు చెందిన శ్రీమతి రేపల్లె జాహ్నవి శ్రీనివాస్ వృత్తి రీత్యా సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ ఇండోనేషియాలోని జకర్తా లో ఓ ఐటి కంపెనీలో సర్వీస్ డెలివరీ మేనేజర్ గా భాద్యతలు నిర్వర్తిస్తున్నారు.ఉద్యోగం చేస్తూనే మాతృ భాష తెలుగుపట్ల ఎంతో ఆసక్తితో లహరి అనే కలం పేరుతో ఎన్నో కవితలు రాశారు.గతంలో సి.నారాయణరెడ్డి గారి జయంతి సందర్భంగానూ,అదేవిధంగా 8వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులోనూ మరియు జాతీయ జెండా ఆవిర్భావ వేడుకల సందర్భంగాను,పలు అంతర్జాల వేదికలతో పాటు జకర్తా లో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆవిడ తన కవితలను వినిపించారు.అంతేకాకుండా మట్టిని రక్షించు వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో ప్రకృతి పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్నారు. పలు అంతర్జాతీయ వేదికల మీద తన కవితలను వినిపిస్తూ తెలుగు భాషాభివృద్ధికి శ్రీమతి జాహ్నవి శ్రీనివాస్ చేస్తున్న కృషిని గుర్తించి ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఈ ఏడాది సెప్టెంబర్ 24వ తేదీన జరిగే తానా ప్రపంచ సాహిత్య వేదిక ల్లో భాగంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న " నారీ సాహిత్య భేరీ" అంతర్జాతీయ శతాధిక కవయిత్రుల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రత్యేక అతిధిగా ఆహ్వానం పలికారు. తానా వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తన కవిత్వం వినిపించదానికి తనకు విశిష్ఠ స్థానాన్ని కల్పించినందుకు తానా అధ్యక్షులు శృంగవరపు నిరంజన్ గారికి,తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్ గారికి,సమన్వయ కర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు జాహ్నవి శ్రీనివాస్. దాదాపు 14గంటల పాటు నిర్విరామంగా జరిగే ఈ సాహిత్య సమ్మేళన కార్యక్రమంలో భారత దేశం నుండే కాకుండా సుమారు 15 దేశాలకు చెందిన ప్రముఖ తెలుగు కవయిత్రులు,రచయితలు,ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.వీరితో పాటు వివిధ రంగాల్లోని ప్రముఖ మహిళలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.అంతర్జాతీయ స్థాయిలో అంతర్జాలంలో జరిగే ఈ కార్యక్రమం 10కి పైగా మాధ్యమాలలో ప్రత్యేకంగా ప్రసారం చేయనున్నారు.యాప్ టివి ద్వారా యూరోపియన్ దేశాలు,అమెరికా వంటి దేశాల్లో ఈటివి భారత్,మనటివి,తెలుగువన్,తానా అధికారిక యూట్యూబ్,ఫేస్బుక్ ఛానెల్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.ఇటువంటి అంతర్జాతీయ కార్యక్రమంలో పాల్గొనేందుకు తనకు అవకాశం కలగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు శ్రీమతి జాహ్నవి శ్రీనివాస్.

ఘనంగా గురజాడ అప్పారావు జయంతి

విశాలాంధ్ర- విజయవాడ (వన్ టౌన్): సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు 116వ జయంతి వేడుకలు బి ఆర్ టి ఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి,క్లబ్ అధ్యక్షులు వాకర్ గుర్రం ఏడు కొండలు మాట్లాడుతూ అనేక సాంఘిక దురాచారాలు రూపు మాపెందుకు తన రచన ల ద్వారా కృషి చేసిన మహనీయులనీకొనియాడారు,తొలుత గురజాడ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొండా య గుంట రాము, కోశాధికారి డాక్టర్ బ్రహ్మా దేశం వసంత కుమార్, ఎక్స్ రే కార్యదర్శి బోడి ఆంజనేయ రాజు,కనుమూరి నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రహాస్పిటల్స్ లో ఉచిత గుండె ఆపరేషన్లు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ఆంధ్రహాస్పిటల్స్, హీలింగ్ లిటిల్ హార్ట్స్ యూకే చారిటీ సౌజన్యంతో 8 మంది చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారు డాక్టర్ రమణ దన్నపనేని లివర్ పూల్ హాస్పిటల్స్ యు,కె నుండి విచ్చేసి ఈ క్యాంపులో సర్జరీలు చేసారు.విజయవాడ ఆంధ్ర హాస్పిటల్స్ హార్ట్ అండ్ బ్రెయిన్ విభాగంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆంధ్ర హాస్పిటల్స్ చీఫ్ ఆఫ్ చిల్డ్రన్ సర్వీసెస్ డా. పి వి రామారావు మాట్లాడుతూ. గత ఎనిమిది సంవత్సరాల నుండి ఇప్పటివరకు గుండె శాస్త్ర చికిత్సలు క్యాంపులు నిర్వహించామని. క్లిష్టమైన గుండె జబ్బులు ట్రాన్స్ పోసిసస్ ఆఫ్ గ్రేట్ ఆర్థరీస్, టెట్రాలజీ ఆఫ్ ఫాలో ఆబ్సెంట్ పల్మనరీ వాల్వ్, సింగిల్ వెంట్రికల్ ఫిజియాలజీ క్లిష్టమైన గుండె ఆపరేషన్లు ఈ క్యాంపులో విజయవంతంగా నిర్వహించామని అన్నారు ఇప్పటి వరకు మూడు వేల ఐదువందల మంది చిన్నారులకు ఆపరేషన్లు చేసి ఎ పి లోనే అత్యధిక పిల్లల గుండె సర్జరీలు చేసిన ఘనత సాధించామన్నారు. డాక్టర్ రమణ న్నపనేని మాట్లాడుతూ ఆంధ్ర హాస్పిటల్ లో గత ఎనిమిది సంవత్సరాలుగా ఉచిత పిల్లల గుండె ఆపరేషన్ క్యాంపులు నిర్వహిస్తున్నారని తాను స్వయంగా నాలుగు క్యాంపుల్లో పాల్గొని చిన్నారులకు సర్జరీలు చేయడం జరిగిందన్నారు కొంతకాలం తరువాత విదేశీ వైద్య బృందంతో అనే లేకుండా ఆంధ్ర హాస్పిటల్ టీమే క్లిష్ట ఏమైనా గుండె ఆపరేషన్లు నిర్వహించే దిశగా పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీమన్నారాయణ, డా.విక్రమ్,డా.కృష్ణ ప్రసాద్, డా.రమేష్, డా.బాలకృష్ణ పాల్గొన్నారు.

అల్జీమర్స్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అల్జీమర్స్ జబ్బుకు ఖచ్చితమైన, పూర్తిగా నయం చేసేటువంటి వైద్యం ఇంతవరకు అందుబాటులో లేదు. కాని వ్యాధి తొందరగా ముదరకుండా తీవ్రతను తగ్గించడానికి కొన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి అని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అయోధ్య ఆర్.కె.చైల్డ్ సైకియాట్రిస్ట్ డాక్టర్ మానస కాజ తెలిపారు. ప్రపంచ అల్జీమర్స్ డే సందర్భముగా మానస సైకియాట్రిక్ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఒక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్జీమర్స్ వ్యాధి గురించి ప్రతిఒక్కరు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. అల్జీమర్స్ మతిమరుపు జబ్బు ముఖ్యంగా వారసత్వంగా సంక్రమించే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా 60 సం.లు వయస్సు పైబడిన వారిలో ఎక్కువగా ఉంటుందన్నారు.అల్జీమర్స్ జబ్బు రావడానికి మెదడులో "అసిటైల్ కోలిన్" అనే రసాయనిక ద్రవం తగ్గడం వల్ల వస్తుంది.సాధారణ ప్రోటీన్లు మెదడు కణజాలంలో చేరడం వల్ల మతిమరుపు జబ్బు వస్తుంది.వారు ప్రధానంగా మతిమరుపు దానిని గుర్తించే లక్షణం కొన్ని గంటల ముందు జరిగిన సంఘటనలు మర్చిపోవడం, పదేపదే అడగడం, చెప్పిందే చెప్పడం జరుగుతుందన్నారు.అలాగే కుటుంబ సభ్యుల పేర్లు తొందరగా గుర్తుకు రాకపోవడం,రోజువారి కార్యక్రమాలు క్రమ పద్ధతిలో గుర్తుకురాక తికమకపడటం. ఆహారం తిన్నది,సమయ మరచిపోవడం.అనవసరమైన అనుమానాలు మరియు అభద్రతలకు గురికావడం, వింతగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు.అటువంటి వారికి నివారణ చర్యలు మతిమరుపు జబ్బును మొదటి దశలోనే గుర్తించినట్లయితే కొన్ని రకాల మందులు వాడటం వల్ల జబ్బు తొందరగా తీవ్రరూపం దాల్చకుండా కాపాడవచ్చు.బి.పి, షుగర్ లాంటి జబ్బులను అదుపులో ఉంచుకోవడం. మెదడును పదునుపట్టే కొన్ని రకాల వ్యాయామాలు చేయడం. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం సరైన పోషక ఆహార అలవాట్లను పాటించడం మంచిది అన్నారు.మద్యం, మత్తు ప్రమాదకరమైన డ్రగ్స్ జోలికి పోకపోవడం.మతిమరుపుతో ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మతిమరుపు జబ్బుతో బాధపడేవారిని సంరక్షించే కుటుంబ సభ్యులకు వాళ్ళని జాగ్రత్తగా చూసుకొవలసి బాధ్యత ఉందన్నారు.

దళితుల ఆత్మ గౌరవ యాత్ర

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: దళితుల ఆత్మ గౌరవం, కూలీ, ఉపాధి, సంక్షేమం, డప్పు కళాకారుల జీవితానికి భద్రత కై జరుగుతున్న దళిత రక్షణ యాత్ర గురువారం పెనుగంచిప్రోలు కు చేరుకుని పలు గ్రామాల్లో యాత్ర కొనసాగింది. ఈసందర్భంగా దళిత రక్షణ యాత్ర కన్వీనర్, జిల్లా కెవిపి ఎస్ కార్యదర్శి జి. నటరాజు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 200 పని దినాలు కల్పించాలని, ఉపాధి కూలీలకు 600 రూపాయలు రోజువారి వేతనం ఇవ్వాలని . డప్పు కళాకారులకు, చర్మ వృత్తి దారులకు 5000 రూపాయలు పెన్షన్ పెంచాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు. గ్రామాల్లో,స్మశన స్థలాలు అన్యాక్రాంతనికి గురి కావడం,, చుట్టూ ఫెన్సింగ్ లేక అక్రమ దారులు వారి ఇష్ట రాజ్యాంగ అక్రమించకూంటునారని ప్రజలు ఈ యాత్ర దృష్టికి తీసుకు వచ్చారని ఆయన పేర్కొన్నారు. నవాబ్ పేటలో దళిత ప్రజల పిల్లలు 2 నుంచి 5వ తరగతి చదువుతున్న ఈగ్రామంలో పాఠశాల లేక నందిగామ మండలాల్లోని ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్న అనాసాగరం గ్రామంలో ని జిల్లా పరిషత్ హై స్కూల్ కు పంపించ లేక పిల్లలను చదువులు నిలిచి పోతున్నట్టు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితవ్యవసాయ కూలీలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. ఈ యాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 29 వే తేదీన విజయ వాడలో జరుగుతున్న మహా ధర్నా కు, తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత రక్షణ యాత్ర బృందం , సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి కాకాని వెంకయ్య, సహాయ కార్యదర్శి వినయ్ కుమార్,తోటచర్ల ప్రసాద్,శనగపాడు గ్రామం నక్క ఆశీర్వాదం, కుక్కమూడి రాజు, తుమ్మల వెంకట్ రమణ తదితరులు యాత్ర బృంద సభ్యులు గా పెనుగంచిప్రోలు, ముండ్లపాడు, నవాబుపేట, శనగపాడు,పోన్నవరం,సుబ్బయిగూడెం,ముచ్చింతల,అనిగళ్ళపాడు గ్రామాల్లో యాత్ర కొనసాగింది..

ఆరోగ్యానికి ఆహారానికి అవినాభావ సంబంధం : ఎంఈఓ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ఆరోగ్యానికి ఆహారానికి అవినాభావ సంబంధం ఉన్న దృష్ట్యా ఈ ఏడాదిని కేంద్రం సిరిధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని పెనుగంచిప్రోలు మండల విద్యాశాఖ అధికారి డి రవీందర్ నాయక్ అన్నారు. నేషనల్ సైన్స్ సెమినార్, మిల్లెట్ ది సూపర్ ఫుడ్ అంశంగా పెనుగంచిప్రోలు మండల స్థాయిలో జరిగిన ప్రజెంటేషన్ లో నాలుగు ఉన్నత పాఠశాలలు, శివాపురం యుపి పాఠశాల పాల్గొన్నాయి. ఛార్టులు, సిరిధాన్యాల ప్యాకెట్ లతో, సిరిధాన్యాల వంటలు (ముళ్ళపాడు పాఠశాల) చక్కగా ప్రజెంటేషన్ ఇచ్చారు. పెనుగంచిప్రోలు బాలుర ఉన్నత పాఠశాల నుంచి కందుకూరి శ్రీజ పేపర్ ప్రజెంటేషన్ ఇచ్చింది. మెటీరియల్ తయారీ, ప్రజెంటేషన్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని శివాపురం యుపి పాఠశాలకు చెందిన భూక్యా లక్ష్మీప్రసన్న ను ప్రథమ స్థానానికి ఎంపిక చేయడం జరిగింది. ముక్కా సత్యనారాయణ సమన్వయంచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెనుగంచిప్రోలు యం ఇ ఓ డి రవీందర్ నాయక్ , ఇన్చార్జి హెచ్ ఎం పచ్చల సునీల్ కుమార్.ఉపాధ్యాయులు నాగరాజు, విజయకుమారి, సరస్వతి, ఉష తదితరులు పాల్గొన్నారు.విజేత గా నిలిచి న లక్ష్మి ప్రసన్న శనివారం విజయవాడ లోని లయోలా కళాశాలలో జిల్లా స్థాయి ప్రెజెంటేషన్ లో పాల్గొన నున్నారు అన్ని తెలిపారు.

మల్లయోద సంఘీభావ సంకలన పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర- కంచికచర్ల: మహిళా రెజ్‌లర్లపై లైంగిక దాడులకు నిరసనగా మల్లయోద సంఘీభావ సంకలన పుస్తక ఆవిష్కరణ సభ ఈనెల 23 శనివారం సాయంత్రం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుందని కంచికచర్లకు చెందిన కవి సంపాదకుడు నీలం సర్వేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ సభ అంబేద్కర్ డెన్సిటీ నిర్వహించే ఈ కార్యక్రమానికి వాడ్రేపు వీరలక్ష్మి దేవి, పి లక్ష్మీ నరసమ్మ, రీమాషాను, అరసవల్లి కృష్ణ, జన జ్వాల తదితర వక్తలు పాల్గొంటారని తెలిపారు.

సిద్ధార్థ మహిళ కళాశాలలో గురజాడ జయంతి వేడుకలు

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : గురజాడ అప్పారావు 161 వ జన్మదిన సందర్భంగా శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళాం శ్రీ జూనియర్ కళాశాలలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ పద్మజ గ ఆయన చిత్రపటమునకు పూలమాల వేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురజాడు సుప్రసిద్ధమైన కన్యాశుల్కం" వంటి నాటకాలు రచించి సమాజంలో మార్పు తీసుకురావటానికి సాహిత్యాన్ని ఆయుధంగా చేసికొన్న గురజాడ వారు సుచించిన బాటలో సమాజంలోని పౌరులందరు కలిసి మెలసి బ్రతకాలని విద్యార్థులకు సూచనలిచ్చారు.కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యలలో జరిగిన ఈ సభలో తెలుగు అధ్యాపకులు, ఇతర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పిచ్చి వాగుడు ఆపాలి : అనూష

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): కాపు పెద్దలు పవన్ కళ్యాణ్ కి మద్దత్తు ఇవ్వమంటూ వైసీపీ పాలేరులు పిచ్చి వాగుడు ఆపాలని 42వ డివిజన్ జనసేన నాయకురాలు తిరుపతి అనూష అన్నారు. ఎవరు పెద్దలు...? ఎవరు ఇచ్చరు మీకు పెద్దరికం..? అని ప్రశ్నించారు. కులం పేరు చెప్పి పబ్బం గడుపుకునే ప్రతి ఒక్కడు పవన్ కళ్యాణ్ కి ఉచిత సలహా ఇచ్చేవాళ్లే... అని ఎద్దేవా చేశారు. సింగల్ గా పోటీ చేసినప్పుడు మీరంత ఎక్కడ పోయారు....? మీ కాపు సంఘాలుఎక్కడ ఉన్నాయి...? మీరందరూ అప్పుడు నిద్రపోతున్నారా..? పలు ప్రశ్నలని సంధించారు. మందు వైసిపి లో కాపు నాయకులు అందర్నీ మూకుమ్మడిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజీనామాలు చేసి ప్రెస్ మీట్ పెట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎంతో ప్రయత్నం చేస్తున్న పవన్ కళ్యాణ్ ని ఒక కులం పేరు చెప్పి కొంతమంది పాలేరులతో ప్రెస్ మీట్ లు పెట్టిస్తున్న జగన్మోహన్ రెడ్డిని త్వరలోనే ప్రజలు తరిమికొడతారన్నారు. కాపులే కాదుమనవత్వం ఉన్న మనుషులు ఎవ్వరూ కూడ పవన్ కళ్యాణ్ ని వ్యతిరేకించారన్నారు. ఎందుకంటే ఆయన కష్టపడిన సొంత సొమ్ముని ప్రజలకు పంచిపెడుతున్నారు అని తెలిపారు. అలాంటి వ్యక్తి గురించి కొంతమంది పనికిమాలినోళ్లు మాట్లాడితే పట్టించుకొనే పరిస్థితి లో ఎవరూ లేరని హితవు పలికారు.

అక్కినేని శతజయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలు ఈ నెల 23వ తేదీ స్థానిక గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఘనంగా జరుపుతున్నట్లు అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో లబ్ధప్రతిష్టులైన ప్రముఖులకు అవార్డుల ప్రధానం జరుగుతుందన్నారు. ముఖ్యఅతిథులుగా డాక్టర్ అక్కినేని కుటుంబ సభ్యులు, సినీ గేయ రచయిత భువనచంద్ర, మాటల రచయిత బుర్ర సాయి మాధవ్, వేద కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి తదితరులు పాల్గొంటారన్నారు. ప్రముఖ సాహిత్య పరిశోధకులు పారా అశోక్ కుమార్ రచించిన 'అక్కినేని 100'(శత వసంతాల అక్కినేనికి చిత్రాంజలి) పుస్తక ఆవిష్కరణతో పాటు పద్మశ్రీ అన్నవరపు రామస్వామి, డాక్టర్ కొండ బోలు బసవపున్నయ్య, ప్రముఖ నవలా రచయిత్రి లల్లా దేవి, మనసు ఫౌండే షన్ ఎంబీ రాయుడు, చిత్రకళాకారుడు రాపర్ల వినోద్ చౌదరి తదితర ప్రముఖులకు పురస్కార ప్రధానోత్సవం జరుగుతుందని చెప్పారు. అపర ఘంట సాల బాలకామేశ్వరరావు, శాంతి శ్రీ బృందంచే అక్కినేని పాటల సంగీత విభావరి, చందు(హైదరాబాద్) బృందం ప్రదర్శన కార్యక్రమాలు ఆహుతులను అలరింపచేయనున్నాయని తెలిపారు. నగర ప్రజలు, అక్కినేని అభిమానులు, సినీ, సాహిత్యాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పెదకాకాని : నవజీవన్ బాల భవన్ వారి ఆధ్వర్యంలో పెదకాకానిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్దాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా గురు వారం ఏర్పాటు చేశారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మత్తు పధార్థాలతో బతుకు దుర్భరం చేసుకోవద్దన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మాన సికంగా కృంగిపోతారని అన్నారు. క్యాన్సర్, ఇతర ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన బాలలు, యువతను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావ చ్చని చెప్పారు. వివరాలకు 9490492020 సంప్రదించవచ్చని తెలిపారు. పెదకాకాని సర్పంచ్ గోళ్ళ స్వరూపారాణి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మధులత దుర్గం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భాస్కరరావు, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ మహిళలను నిలువునా మోసగిస్తున్న బీజేపీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మహిళా రిజర్వే షన్ బిల్లు రాజకీయ ఎత్తుగ డలో భాగమేనని, బీసీ అని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ దేశ జనాభాలో 50శాతం పైగా ఉన్న బీసీ మహిళలను మోసం చేయడం తగదని ఇద్వా వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సామాజికవేత్త గోళ్ళమూడి రాజా సుందర్ బాబు విమర్శించారు. గురువారం స్థానిక అంకమ్మ నగర్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయ ప్రాంతంలో ఇద్వా మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో రాజ్యసభలో పెట్టిన మహిళా బిల్లును నేడు హడావిడిగా ఎన్డీఏ ప్రభుత్వం బయటికి తీసి తామేదో మహిళలను ఉద్ధరిస్తున్నట్లు ప్రవర్తించటం తగదని అన్నారు. ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో మభ్య పెడుతున్నారనీ దుయ్యబట్టారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళల పట్ల జరిగిన అకృత్యాలను కప్పిపుచ్చేందుకే మహిళా బిల్లును తాత్కాలికంగా తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. అలాగే ప్రస్తుతం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్లు 2024 ఎన్నికలకు వర్తించవని 2029 ఎన్నికలకు వర్తిస్తాయని చెప్పటం ఇది ఎన్నికల డ్రామాగా రాజా సుందరబాబు అభివర్ణించారు. ఇద్వా కార్యదర్శి ఆలూరి కోటేశ్వరి, సహాయ కార్యదర్శులు సుష్మ, సౌమ్యలు తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నా జయప్రదం చేయండి: మాల్యాద్రి

విశాలాంధ్ర- గుంటూరు : మున్సిపల్ రంగంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగ, కార్మికుల పెండింగ్ సమస్య లను పరిష్కరించాలని కోరు తూ ఈ నెల 21న తలపెట్టిన ధర్నాలో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శానిటరీ డివిజన్ పరిధిలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర జనాభా పెరుగుదలకు అనుగుణంగా కార్మికులను పెంచాలని, జీపీఎఫ్ ఖాతాలు తెరవాలని డిమాండ్ చేశారు. సరెండర్ లీవులు, ఎన్కాష్మెంట్ రెండున్నర సంవత్సరాలు దాటిన పెండింగ్‌లోనే ఉంచి మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల శ్రమను అవమానిస్తున్నార న్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీస వేతనాలను అందివ్వాలని, స్కూల్ స్వీపర్లకు ఫుల్ టైం జీతాల చెల్లింపు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు, ఉద్యానవన కార్మికులకు, డ్రైవర్లు, డ్రైనేజీ కార్మికులకు రూ.6 వేలు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, బదిలీ కార్మికులను అప్కాస్‌లో చేర్చాలని, కొవిడ్ నేపథ్యంలో విధుల్లోకి తీసుకున్న కార్మికులను కొన సాగించాలని తదితర డిమాండ్లపై దశల వారీ ఆందోళనలకు రాష్ట్ర సమితి పిలుపునిచ్చిందని చెప్పారు. 24న ఆయా కార్యాలయాల ఎదుట మానవహారాలు జరిపి, 26న రీజినల్ డైరెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాలలోనైనా మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో 27న రాష్ట్ర సమితి సమావేశం జరిపి దీర్ఘకాలిక పోరాటాల ఉధృతి పెంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సద్గుణరావు, మంగమ్మ, వెంకట సుబ్బమ్మ, శ్రీను, లీలా, ధనమ్మ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపం పక్కన టీడీపీ నాయకులు చేపట్టిన సామూహిక రిలే నిరహారదీక్షలు కొనసాగుతున్నాయి. 'బాబుతో-నేను' పేరుతో నియోజవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు దీక్షలను ప్రారంభించారు. సాయంత్రం ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే చంద్రబాబు చేసిన నేరమా అంటూ ప్రశ్నించారు. రిలే నిరహార దీక్షలో కూర్చున్న వారిలో పడవల మహేష్, కొప్పుల మధుబాబు, సింగిరిశెట్టి లీలా కృష్ణ, జంగాల వెంకటేష్, పినపాటి జీవన్ తదితరులు ఉన్నారు.